ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.02.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాధాలు తెలిపే తీర్మానానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజ్యసభలో ఈరోజు సమాధానమిస్తారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు తెలిపారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిస్సా పర్యటనలో భాగంగా ఈరోజు మయూర్భంజ్ లోని సిమిలిపాల్ టైగర్ రిజర్వ్ ను సందర్శిస్తారు.

3. కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో భారత టాక్సీని ప్రారంభిస్తారు.

4. కృత్రిమ మేధ ఏఐ పై నిర్వహించే ప్రపంచ శిఖరాగ్ర సదస్సుకు భారత్ నాయకత్వం వహించడాన్ని ఐక్యరాజ్యసమితి అధినేత ఆంటోనియో గుటెరస్ కొనియాడారు.

**RS - PM REPLY**

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాధాలు తెలిపే తీర్మానానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజ్యసభలో ఈరోజు సమాధానమిస్తారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు తెలిపారు. సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లిఖార్జున ఖర్గే చేసిన ఆరోపణకు స్పందిస్తూ రిజీజు... ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని మంత్రులందరూ వినాలనుకుంటున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రధానమంత్రి ప్రసంగాన్ని వినదలుచుకోవడం లేదని అన్నారు. అది వారి స్వంత నిర్ణయమని రిజీజు అన్నారు.

బైట్ ... కిరణ్ రిజీజు

రాజ్యసభ ఒకటి మాత్రమే సభ కాదని రాజ్యసభ, లోక్ సభ రెండూ కలిస్తేనే పార్లమెంట్ అని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యసభలో లోక్ సభకు సంబంధించిన అంశాలను చర్చించకూడదన్న ఖర్గే వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జెపి నడ్డా అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఏ అంశాన్నైనా పార్లమెంట్ లో చర్చించేందుకు సిద్ధంగా ఉందని, కానీ ప్రతిపక్ష సభ్యులు లోక్ సభలో అంతరాయం కల్గిస్తున్నారని నడ్డా అన్నారు.

**NSD**

## LS – ADJOURN

కాగా, అంతకుముందు పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించేందుకు లో క్ సభ ఈ ఉదయం 11 గంటలకు ప్రారంభమైనప్పుడు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా నిన్న ట్రెజరీ బెంచ్ దగ్గరకు వచ్చి నినాదాలు చసిన ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన సముచితం కాదని , సభ గౌరవానికి ఇది విరుద్ధమని ఓం బిర్లా అన్నారు. సభ గౌరవాన్ని , నిర్వహణను చేపట్టడం సభ్యులందరి సమిష్టి బాధ్యతని స్పీకర్ తెలిపారు. సభా గౌరవం పాటించకపోతే, సభా కా ర్యకలాపాలు సజావుగా నిర్వహించడంలో ఏ స్పీకర్ కైనా కష్టమవుతోందని ఆయన చెప్పారు.

**NSD**

## PREZ-VISIT---ODISHA

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిస్సా పర్యటనలో భాగంగా ఈరోజు మయూర్భంజ్ లోని సిమిలిపాల్ టైగర్ రిజర్వ్ ఈ సాయంత్రం సందర్శిస్తారు. ఆరు రోజుల ఒడిస్సా పర్యటలో ముర్ము ఈ ఉదయం రాయ్ రంగ్ పూర్ లోని శ్రీజగన్నాధ ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. అనంతరం తమ స్వగ్రామమైన పహాడ్ పూర్ లో వారి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం స్థాపించిన ఎస్ఎల్ఎస్ మెమోరియల్ పాఠశాల విద్యార్థులతో సంభాషిస్తారు. అనంతరం ఈ సాయంత్రం ద్రౌపది ముర్ము సిమిలిపాల్ టైగర్ రిజర్వ్ చేరుకుని అక్కడి గొప్ప జీవ వైవిధ్య అనుభూతిని

పొందుతారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ఈ అడవుల్లో నివసించే గిరిజన మహిళలు, యువతతో ముచ్చటిస్తారు. కాగా, ఒడిస్సా ప్రభుత్వం నిర్వహిస్తున్న బ్లాక్ స్వాన్ సమ్మిట్ ఇండియాకు హాజరయ్యేందుకు తిరిగి రాష్ట్రపతి రేపు భువనేశ్వర్ కు చేరుకుంటారు.

**NSD**

## BHARAT TAXI LAUNCH- SHAH

భారతదేశం తొలి రైడ్ హైలింగ్ ప్లాట్ ఫామ్ భారత్ టాక్సీను కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. సహకార్ సే సమృద్ధి అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికతకు అనుగుణంగా రూపొందించిన భారత్ టాక్సీ దేశంలో సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ... సమ్మిళిత, పౌర-కేంద్రీకృత సేవలు , రవాణా సమస్యల పరిష్కారాలను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. వాహనాల సారధిగా పిలవబడే డ్రైవర్లకు యజమానుల హోదా కల్పిస్తూ.. సారథిలుగా వారి కార్యకలాపాలను సజావుగా నిర్వహించడంలో భారత్ టాక్సీ తోడ్పడుతుందని సహకార మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ భారత్ టాక్సీ జీరో-కమీషన్ , సర్జ్-ఫ్రీ ధరల ఆధారంగా పనిచేస్తుంది. డ్రైవర్లకు లాభాలను అందిస్తుంది. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పదవీ విరమణ, పొదుపులు వంటి చొరవల ద్వారా డ్రైవర్ల సామాజిక భద్రతకు భారత్ టాక్సీ ప్రాధాన్యత ఇస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారత్ టాక్సీ కేవలం పౌరులకు లాభాన్ని అందిచడమే కాక యజమాని హోదాను కల్పిస్తోందని అమిత్ షా అన్నారు. కాగా, మహిళల భద్రత, సాధికారతపై దృష్టి సారించడంలో భాగంగా చేపట్టిన బైక్ దీదీ వంటి కార్యక్రమాలు అమలుతో ఇప్పటి వరకు నూట యాభై మందికి పైగా మహిళా డ్రైవర్లు భారత్ టాక్సీలో చేరారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

## BHUBANESWAR BLACK SWAN SUMMIT

భారత్ నేత్ర పథకంలో భాగంగా ఒడిశా ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండు రోజుల బ్లాక్ స్వాన్ సమ్మిట్ ఇండియా ఈరోజు భువనేశ్వర్ లో ప్రారంభమవుతుంది. కృత్రిమ మేధ ఏఐ , ఫింటెక్,

ఇన్స్యూటెక్, డిజిటల్ ఫైనాన్స్ రంగాల్లో ఆచరణాత్మక అమలు , అధునాతన సాంకేతిక తల వినియోగంలో ఒడిస్సా రాష్ట్రాన్ని కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. భారత్ లో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సదస్సు 24 దేశాల నుండి 17 వందల మంది ప్రతినిధులను ఆకర్షించింది. ప్రపంచ అంశాలు, వినూత్న పద్ధతులను తెలిపేందుకు ఐదు ఖండాల నుండి దాదాపు వంద మంది వక్తలు ఈ సదస్సులో పాల్గొంటారు. తొలి రోజు ప్రారంభం రోజున నైపుణ్యాభివృద్ధి, ఉపాధిపై ప్రధానంగా దృష్టి సారిస్తూ యువతకు భవిష్యత్ అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఉద్యోగ మేళాను కూడా ఏర్పాటు చేశారు.

NSD

**PM MALAYSIA VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 7, 8 తేదీల్లో మలేషియాలో పర్యటిస్తారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానమంత్రి మోదీ మలేషియాలో పర్యటించడం ఇది మూడో సారి. కాగా, 2024 ఆగస్టులో భారత్–మలేషియా ద్వైపాక్షిక సంబంధాలను 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం'గా ఉన్నతీకరించారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మలేషియా ప్రధాన మంత్రిత్వ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**PLASTINDIA-EXHIBITION**

ప్రపంచంలోని ప్రముఖ ప్లాస్టిక్ ప్రదర్శనలలో ఒకటైన PLASTINDIA 2026 ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో 2 వేలకు పైగా అంతర్జాతీయ ప్రదర్శనకారులు యంత్రాలు , ముడి పదార్థాలు , ఆర్థిక పరిష్కారాలలో అత్యాధునిక ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని రసాయనాలు , ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమం వాణిజ్యం , సాంకేతికత, ప్రతిభ, పర్యాటకం, వ్యూహాత్మకతపై దృష్టి సారిస్తుంది. కాగా, తొలిసారిగా జీరో వేస్ట్ ఎగ్జిబిషన్ గా ప్లాస్టి ఇండియా 2026 ను చేపడుతున్నట్లు

మంత్రిత్వ శాఖ తెలియజేసింది. వికసిత్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్ కు అనుగుణంగా ఈ ప్రదర్శనను భారత్ నెక్స్ట్ పేరిట నిర్వహించనున్నారు. సుస్థిరమైన ప్లాస్టిక్ పరిష్కారాలకు యువత, ఆవిష్కర్తలు, అంకుర పరిశ్రమలు తమ ఆలోచనలను ప్రదర్శించేందుకు ఈ ఎగ్జిబిషన్ ఒక వేదికగా నిలుస్తుంది.

NSD

**UN- INDIA AI SUMMIT**

అంతర్జాతీయ సంబంధాలలో అత్యంత కీలక అంశాల్లో ఒకటైన కృత్రిమ మేధ ఏఐ పై నిర్వహించే ప్రపంచ శిఖరాగ్ర సదస్సుకు భారత్ నాయకత్వ పాత్ర పోషించడాన్ని ఐక్యరాజ్యసమితి అధినేత ఆంటోనియో గుటెరస్ ప్రశంసించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ అధునా ధన సాంకేతికత ఏఐ వల్ల సంభవించే సవాళ్లు , అందించే అవకాశాలపై చర్చించేందుకు ప్రపంచ దేశాలు కలిసి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో ఈనెల 19 , 20 తేదీల్లో జరిగే ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 లో పాల్గొనేందుకు గుటెరస్ భారత్ కు విచ్చేస్తారు. ఫ్రాన్స్ ఏ ఐ యాక్షన్ సమ్మిట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన ఈ శిఖరాగ్ర సదస్సు... దక్షిణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న తొలి భౌగోళిక ఏఐ శిఖరాగ్ర సదస్సు. కాగా, ఈ సదస్సులో AI పరిపాలనకు స మ్మిళిత, సుస్థిరమైన విధానాలను అనుసరిస్తూ ప్రజలు , ప్రపంచం పురోగతి కేంద్రం గా చర్చి స్తారు. ఈ సదస్సులో భాగంగా ప్రభుత్వాలను , పౌర సమాజాన్ని, ప్రైవేటు రంగాన్ని ఒకే వేదికపై తీసుకు రావడంలో భారత్ చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు దాదాపు 100 కు పైగా దేశాల నుండి 500 అంకుర పరిశ్రమలతో సహా దాదాపు 35 వేల మంది ప్రతినిధులు నమోదు చేసుకున్నారు. ఇది బాధ్యతయుతమైన సమ్మిళిత వినియోగానికి పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తుంది.

NSD

**SEYCHELLES-PRESIDENT---CHENNAI**

సీషెల్స్ అధ్యక్షుడు ఫ్యాట్రిక్ హెర్మీన్ భారత్ లో తొలి అధికారిక పర్యటన నిమిత్తం ఈ ఉదయం చెన్నైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి మదివెందన్ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారు. ఐదు రోజుల భారత పర్యటన లో భాగంగా ఫ్యాట్రిక్ హెర్మీన్ ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవితో సమావేశమవుతారు. భారత్ – సీషెల్స్ మధ్య 50 సంవత్సరాల ధృడమైన దౌత్యపరమైన సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన జరుగుతుంది. ప్యాట్రిక్ హెర్మనీ ఈ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ద్వైపాక్షిక, ప్రాంతీయ, పరస్పర ఆసక్తి గల అంతర్జాతీయ అంశాలపై చర్చిస్తారని విదేశీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, హిందూ మహాసముద్రంలో భారత్ కు కీలక పొరుగు దేశంగా ఉన్న సీషెల్స్, భారతదేశ దార్శనీకత మహాసాగర్ లో ప్రత్యేక స్థానం కలిగింది.

NSD

**CHHATTISGARH - MAOIST KILLED**

చత్తీస్ గడ్ లోని బీజాపూర్ జిల్లాలో ఈ ఉదయం భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. ఈ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు జిల్లాలోని దక్షిణ ప్రాంతంలో భద్రతా దళాల సంయుక్త బృందం గాలింపు చర్యలు చేపట్టాయని పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఈ ఉదయం భద్రతా దళాలు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. ఎన్ కౌంటర్ స్పాట్ నుండి ఒక మావోయిస్ట్ మృతదేహంతో పాటు ఒక ఓకే 47 రైఫిల్ ను స్వాధీనం చేసుకున్నాయి.

NSD

**WPL-CRICKET**

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో వడోదర లోని బిసిఏ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

NSD

**BHUVNESH :: MADHVI** **DPP** **05.02.2026**